సంపుటి :02 సంచిక :248 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

బుధవారం 09, డిసెంబర్ 2025

## ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్

- భద్రకాళి ఆలయ కౌంటర్ లో డూప్లికేట్ టికెట్లు విక్రయించిన ఫలితం
- ఎవరైనా డబ్బు డిమాండ్ చేస్తే తెలపాలన్న ఆలయ ఈవో సునీత

02

# ష్!

తెలంగాణలో స్థానిక స్వరాజ్య సమరంలో మొదటి అంకం ముగిసింది. తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచార కోలాహలం సోమవారం సాయంత్రం 5 గంటలతో ముగియడంతో మైకులు మూగబోయాయి. దీంతో, ఈ విడత ఎన్నికలు జరుగబోయే ప్రాంతాల్లో 'సైలెన్స్ పీరియడ్' తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎల్లుండి గురువారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3,836 గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరుగనుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి, ఉప సర్పంచ్ ఎన్నిక కూడా జరగనున్నాయి. ఈ కీలక ఘట్టం కోసం ఎన్నికల యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రిని రేపు బుధవారం సాయంత్రంలోపు పోలింగ్ కేంద్రాలకు తరలించనున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలను కలెక్టర్లు, ఎస్పీలు పర్యవేక్షిస్తున్నారు.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి



## మొదటి విడత ఎన్నికల ప్రచారానికి తెర

03

- ఎల్లుండి తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్
- అదే రోజు ఓట్ల లెక్కింపు.. ఉపసర్పంచ్ ఎన్నిక
- రేపు పోలింగ్ కేంద్రాలకు చేరుకోనున్న బ్యాలెట్ బాక్సులు
- ఏర్పాట్లలో నిమగ్నమైన ఉమ్మడి జిల్లా యంత్రాంగం
- ముగిసిన మూడో విడత నామినేషన్ల ఉపసంహరణ గడువు



## ఇందిరమ్మ చీరలో గ్లోబల్ సమ్మిట్ కు మంత్రి

02

### లోకల్ అట్రాక్షన్ గా నిలిచిన కొండా సురేఖ

తెలంగాణ రైజింగ్... గ్లోబల్ సమ్మిట్ లో రెండో రోజు మంగళవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లోకల్ అట్రాక్షన్ గా నిలిచారు. గ్లోబల్ సమ్మిట్‌లోకి మంత్రి సురేఖ ఇందిరమ్మ చీరలో అడుగు పెట్టిన క్షణం మొదలు... అందరూ ఆత్మీయంగా ఆమెను పలకరించారు. తొలుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి, జూపల్లి కృష్ణారావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రివర్గ సహచరులుతో తెలంగాణ తల్లి విగ్రహం లాంచ్ చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కిందపడి బాలుడు మృతి



- భయంతో మృతదేహాన్ని ఓసీ త్రీ మట్టిలో దాచిన ట్రాక్టర్ డ్రైవర్
- ధర్మరావుపేటలో విషాదం

04



## అవినీతి కన్నా.. అడుక్కు తినడం మిన్న

- అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం రోజున బిచ్చగాళ్లతో ర్యాలీ
- జ్వాలా అవినీతి వ్యతిరేక సంస్థ, లోక్ సత్తా ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం

03



02

## సీఎంవో.. లోక్‌భవన్‌కు బాంబు బెదిరింపు

- బాంబ్ స్క్వాడ్ తనిఖీలు
- బెదిరింపు మెయిల్ ఫేక్ అని నిర్ధారణ
- హైదరాబాద్‌లో హై అలర్ట్



# ఇందిరమ్మ చీరలో
# గ్లోబల్ సమ్మిట్‌కు మంత్రి

**-లోకల్ అట్రాక్షన్ గా నిలిచిన కొండా సురేఖ**

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ రైజింగ్... గ్లోబల్ సమ్మిట్ లో రెండో రోజు మంగళవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లోకల్ అట్రాక్షన్ గా నిలిచారు. గ్లోబల్ సమ్మిట్‌లోకి మంత్రి సురేఖ ఇందిరమ్మ చీరలో అడుగు పెట్టిన క్షణం మొదలు... అందరూ ఆత్మీయంగా ఆమెను పలకరించారు. తొలుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి, జూపల్లి కృష్ణారావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రివర్గ సహచరులుతో తెలంగాణ తల్లి విగ్రహం లాంఛ్ చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను కలిసిన ప్రతి ఒక్కరూ... సురేఖక్క... ఇందిర్మమ్మ చీర బాగుంది అంటూ కితాబిచ్చారు. అటుతర్వాత మంత్రి సురేఖ దేవాదాయ, అటవీ, పర్యావరణ విభాగానికి సంబంధించిన ప్యానెల్ డిస్కషన్ లో పాల్గొన్నారు. సమ్మిట్ తర్వాత వివిధ స్టాల్స్ ను పరిశీలిస్తున్న సందర్భంలో మంత్రి సురేఖతో... అందరూ సెల్ఫీలు తీసుకునేందుకు ఆసక్తి చూపించారు. సురేఖమ్మ... ఇందిరమ్మ చీర అదుర్స్ అంటూ చెప్పుకొచ్చారు.





అక్షర దర్బార్ Voice of the people

# ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్

- **భద్రకాళి ఆలయ కౌంటర్ లో డూప్లికేట్ టికెట్లు విక్రయించిన ఫలితం**
- **ఎవరైనా డబ్బు డిమాండ్ చేస్తే తెలపాలన్న ఆలయ ఈవో సునీత**





అక్షరదర్బార్, హనుమకొండ : వరంగల్ శ్రీ భద్రకాళి దేవస్థానం బుకింగ్ కౌంటర్లలో విధులు నిర్వర్తిస్తున్న ఆలయ ఉద్యోగులు ఎస్ నరేందర్, పి శరత్‌కుమార్‌పై సస్పెన్షన్ వేటు పడింది. డూప్లికేట్ టికెట్లు విక్రయించినట్లు రుజువు కావటంతో వీరిద్దరిని సస్పెన్షన్ చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి రామల సునీత ప్రకటించారు. శ్రీ భద్రకాళి దేవస్థానంలోని కౌంటర్లలో విధులు నిర్వహిస్తున్న ఆలయ ఉద్యోగులు ఎస్ నరేందర్, పి శరత్ కుమార్ అక్రమాలకు పాల్పడుతున్నారని, డూప్లికేట్ టికెట్లు విక్రయిస్తూ ఆలయం ఆదాయానికి గండి కొడుతున్నారని వచ్చిన ఫిర్యాదులపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. విచారణలో నరేందర్, శరత్ కుమార్ పై వచ్చిన ఆరోపణలు నిజమేనని తేలడంతో ఆ ఇద్దరిని విధుల నుంచి తొలగిస్తూ సస్పెన్షన్ చేసినట్లు ఆలయ ఈవో రామల సునీత వెల్లడించారు. వారి స్థానంలో మరో ఇద్దరిని నియమించినట్లు వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తాము చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పార్కింగ్ స్థలం, చెప్పుల స్టాండ్ వద్ద ఎవరైనా భక్తుల నుంచి డబ్బు డిమాండ్ చేస్తే తమకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. నవగ్రహ మండపం వద్ద మొక్కులు చెల్లించుకునే భక్తులను ఎవరైనా డబ్బు డిమాండ్ చేస్తే తమకు తెలపాలని సూచించారు. ఆదేశాలు ఉల్లంఘించిన ఉద్యోగులు లేదా సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

**చుక్కా రమేష్**



అక్షర దర్బార్, దుగ్గొండి: కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చుక్కా రమేష్ కోరారు. మంగళవారం దుగ్గొండి మండలంలోని పలు గ్రామాల్లో అభ్యర్థులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే, స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తామని రమేష్ హామీ ఇచ్చారు. నిజాయితీ, నిబద్ధతతో పనిచేసి అభివృద్ధి, సంక్షేమ పథకాలలో మండలానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

## సీఎంవో.. లోక్‌భవన్‌కు
# బాంబు బెదిరింపు

**బాంబ్ స్క్వాడ్ తనిఖీలు**

**బెదిరింపు మెయిల్ ఫేక్ అని నిర్ధారణ**

**హైదరాబాద్‌లో హై అలర్ట్**



అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో)తో పాటు లోక్‌భవన్ (రాజ్‌భవన్)ను పేల్చివేస్తామంటూ మంగళవారం ఉదయం మెయిల్ ద్వారా ఆయా కార్యాలయాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. 'వాసుకీ ఖాన్' అనే పేరుతో ఓ ఆగంతకుడు ఈ బెదిరింపు మెయిల్‌ను పంపినట్లు అధికారులు గుర్తించారు. భవనాలను వెంటనే ఖాళీ చేయాలని మెయిల్‌లో పేర్కొనడంతో, అధికారులు అప్రమత్తమయ్యారు. రెండో చోట్ల వీఐపీలను, ప్రముఖులను తరలించారు. తర్వాత బాంబు స్క్వాడ్‌తో సహా పోలీసులు రంగంలోకి దిగి తనిఖీలు చేపట్టారు. చివరకు మెయిల్ ఫేక్ కాల్ అని తేల్చారు. బెదిరింపులపై గవర్నర్ కార్యాలయ సీఎస్‌వో శ్రీనివాస్ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ-మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది, పంపిన వ్యక్తి ఎవరు అనే వివరాలపై పోలీసులు, సైబర్ క్రైమ్ నిపుణుల బృందం దర్యాప్తు కొనసాగిస్తోంది. మరోవైపు శంషాబాద్ విమానాశ్రయానికి కూడా మరో బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. హైదరాబాద్ నుంచి అమెరికా వెళ్లే విమానంలో బాంబు ఉందని, బాంబు పేలకూడదంటే ఒక మిలియన్ డాలర్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ న్యూయార్క్ నుంచి ఈ మెయిల్ వచ్చినట్లు అధికారులు గుర్తించారు. బెదిరింపులతో భద్రతా వ్యవస్థలు అలెర్ట్ అయ్యాయి. తనిఖీలు నిర్వహించి మెయల్ ఫేక్ అని తేల్చాయి.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**కాంగ్రెస్ కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే**

**శాసనసభ్యుడిగా ఎన్నికై రెండేళ్లు పూర్తి**

అక్షరదర్బార్, వర్ధన్నపేట: వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా కేఆర్ నాగరాజు గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి నేటికి రెండు సంవత్సరాలు పూర్తి కావడంతో పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రెండేళ్ల క్రితం ఇల్లంద గ్రామంలోనే మా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించామని, నేడు మళ్లీ ఇదే గ్రామంలో తమ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎద్దు సత్యనారాయణ గెలుపు కోసం ప్రచారంలో పాల్గొంటూ మీ అందరి అపారమైన అభిమానంతో రెండేళ్లు ప్రజాసేవ చేయగలిగానని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు నిజమైన అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, మరో పదేళ్ల పాటు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో సుస్థిరంగా కొనసాగుతుందని ఎమ్మెల్యే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి ఎద్దు సత్యనారాయణ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయూబ్, పార్టీ జిల్లా నేత బొంపెల్లి దేవేందర్ రావు, కాంగ్రెస్ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.



# సజావుగా నిర్వహిద్దాం

**పంచాయతీ ఎన్నికలపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**





అక్షరదర్బార్, హనుమకొండ: పకడ్బందీ ఏర్పాట్ల నడుమ పంచాయితీ ఎన్నికలను సజావుగా నిర్వహించుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల పురస్కరించుకొని ఆయన మంగళవారం పోలీస్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా తొలి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు జరిగే పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు, ఎన్నికల రోజు, ఓట్ల లెక్కింపు సమయంలో స్టేషన్ అధికారులు తీసుకుంటున్న బందోబస్తుపై స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎన్నికల రోజు, ఎన్నికలు అనంతరం నిర్వహించే బడే ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు, అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది నియామకం, బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై సీపీ అధికారులకు పలుసూచనలు చేశారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని. ప్రధానంగా ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీస్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్త పడాలని, పోలీంగ్ కేంద్రాల్లోకి ఓటర్లు వచ్చి వేళ్లే మార్గాలు కేవలం ఒక్కటే మార్గం వుండేల చూసుకోవాలని, ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులకు సమచారం ఇవ్వడంతో పాటు అదనపు పోలీసులను రప్పించుకోవాలని, పోలింగ్ ముగిసిన వెంటనే పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించకుండా, అప్పటి వరకు ఉన్న ఓటర్లను మాత్రమే ఓటేసేందుకు అనుమతించాలని, పోలింగ్ పరసరాల్లో ప్రచారం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఓట్ల లెక్కింపు పూర్తయి సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నిక అయ్యే వరకు పోలీస్ బందోబస్తు నిర్వహించాల్సి ఉంటుందని సన్ ప్రీత్ సింగ్ తెలియజేసారు. ఈ సమావేశంలో డీసీపీలు అంకిత్ కుమార్, కవిత, రాజమహేంద్ర నాయక్‌తో పాటు అదనపు డీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు.

## గుడిమహేశ్వర సర్పంచ్‌గా
# గెలుపు బాటలో స్వప్న సురేష్

అక్షర దర్బార్, దుగ్గొండి: దుగ్గొండి మండలం గుడిమహేశ్వర గ్రామ సర్పంచ్ అభ్యర్థి కూరతోట స్వప్న సురేష్ గెలుపు దిశగా దూసుకెళ్తున్నారని స్థానిక రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. డిసెంబర్ 14న జరగనున్న రెండవ విడత ఎన్నికల్లో గ్రామ ప్రజల మద్దతు తనకు లభిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యమని, గ్రామస్తుల భాగస్వామ్యంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని స్వప్న సురేష్ పేర్కొన్నారు.



# మొగుళ్ళపల్లి సర్పంచ్‌గా చాట్ల విజయను గెలిపించండి

### పున్నం చందర్ రావు



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్ళపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చాట్ల విజయ రవీందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు కోరారు. కాంగ్రెస్ పాలనలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ఉందని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీలను మరింత అభివృద్ధి చేసుకోవాలంటే అధికార కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రతి 15 రోజులకు ఇంటి వద్దకు వస్తా

### మల్లంపల్లి ఇండిపెండెంట్ అభ్యర్థి

అక్షర దర్బార్, ములుగు జిల్లా ప్రతినిధి: మల్లంపల్లి గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి గోల్కొండ రాజు, ఎన్నికల్లో గెలిస్తే అవినీతి రహిత పాలన అందిస్తానని బాండ్ పేపర్‌పై హామీ ఇస్తూ సవాల్ చేశారు. ఎన్నికల్లో గెలిచాక కనీసం ప్రతి 10-15 రోజులకోసారి ప్రతి ఇంటి వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుంటానని తెలిపారు. విద్య, వైద్య, పారిశుద్ధ్య పనులను నిత్యం పర్యవేక్షిస్తానని, మల్లంపల్లిలో పీహెచ్‌సీ సెంటర్‌ను ఏర్పాటు చేసి 24 గంటల వైద్య సేవలు అందుబాటులోకి తెస్తానని తెలిపారు.



### తెలంగాణ తల్లి సోనియమ్మ: పెండెం రామానంద్

అక్షర దర్బార్, నర్సంపేట: తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర స్వప్నాన్ని నెరవేర్చినందుకు సోనియా గాంధీని 'తెలంగాణ తల్లి'గా టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. మంగళవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, ఆమె లేనిదే ప్రత్యేక రాష్ట్రం లేదని రామానంద్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తోందని తెలిపారు.





# బీజేపీతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

### పగడాల కాళీ ప్రసాద్ రావు

అక్షర దర్బార్, పరకాల: పరకాల నియోజకవర్గం నడికూడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వంగ మల్లికార్జున్కు మద్దతుగా బీజేపీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించాయి. బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. పగడాల కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి కేంద్ర నిధులతోనే సాధ్యమని అన్నారు. అందుకే బీజేపీ బలపరిచిన అభ్యర్థి మల్లికార్జున్‌కు 'బ్యాట్' గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.



# కాంగ్రెస్ హామీలు అమలు చేయలేదు

### చల్లా ధర్మారెడ్డి విమర్శ

అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండలం వెంకటేశ్వర్లపల్లిలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పెండ్యాల మహేందర్ రెడ్డి తరపున మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై ప్రజలను మోసం చేసిందని ఆయన విమర్శించారు. ఎన్నికల దృష్ట్యా మాత్రమే బతుకమ్మ చీరలను పంపిణీ చేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. గ్రామాభివృద్ధి కోరుకుంటే బీఆర్ఎస్ అభ్యర్థి మహేందర్ రెడ్డికి 'కత్తెర' గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



### బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి కొనసాగుతుంది: గంట కళావతి

అక్షర దర్బార్, పరకాల: వేల్లంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఏకు మనోహర్కు మద్దతుగా పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 'రింగు' గుర్తుకు ఓటు వేసి మనోహర్‌ను ఘన విజయం సాధింపజేయాలని ఆమె కోరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేసిన సేవలు, నియోజకవర్గ అభివృద్ధిని గుర్తుంచుకోవాలని అన్నారు.



# ష్!

## మొదటి విడత ఎన్నికల ప్రచారానికి తెర

- ఎల్లుండి తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్
- అదే రోజు ఓట్ల లెక్కింపు.. ఉపసర్పంచ్ ఎన్నిక
- రేపు పోలింగ్ కేంద్రాలకు చేరుకోనున్న బ్యాలెట్ బాక్స్‌లు
- ఏర్పాట్లలో నిమగ్నమైన ఉమ్మడి జిల్లా యంత్రాంగం
- ముగిసిన మూడో విడత నామినేషన్ల ఉపసంహరణ గడువు

### అంతా.. గప్‌చుప్

ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం.. పోలింగ్ ముగియడానికి 44 గంటల ముందు నుంచి ఆయా మండలాల్లో సైలెన్స్ పీరియడ్ అమలులోకి వస్తుంది. పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఏ విధమైన ప్రచారాలు నిర్వహించరాదు. గ్రామాల్లో బయట నుంచి వచ్చిన వ్యక్తులు సంబంధిత పంచాయతీ పరిధిలో ఉండకూడదు. వీధుల్లో ప్రజలు గుంపులుగా చేరరాదు. పోలింగ్‌కు ముందు లేదా పోలింగ్ సమయంలో ఏదేని ఉల్లంఘన జరిగినట్లు గమనిస్తే యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సీపీ శాంతిభద్రతలను, ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు.



అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. సోమవారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ఆ తర్వాత మైకులు మూగబోయాయి. బహిరంగ సభలు, కార్నర్ మీటింగ్ లు, రోడ్‌షోలు బంద్ అయ్యాయి. ఎల్లుండి గురువారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్, అదేరోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి, ఉప సర్పంచ్ ఎన్నిక జరుగనుంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులు పోలింగ్‌కు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే పోలింగ్, కౌంటింగ్, రిజల్ట్ ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణపై ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. రేపు బుధవారం సాయంత్రంలోపు ఎన్నికల అధికారులు, సిబ్బంది బ్యాలెట్ బాక్సులతో పోలింగ్ కేంద్రాలకు చేరుకోనున్నారు. తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3,836 గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ పూర్తయిన వెంటనే ఓట్ల లెక్కింపు, వెనువెంటనే ఫలితాల విడుదల, ఉప సర్పంచ్ ఎన్నిక జరగనున్నందున ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భారీగా భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతపరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. మరో వైపు రెండో విడత పంచాయతీ ఎన్నికలకు అభ్యర్థుల ప్రచారం కూడా జోరుగా సాగుతున్నది. ఈ విడత ఎన్నికల పోలింగ్ 14న జరుగనుంది. ఈ నెల 17న జరిగే మూడో విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ఉప సంహరణ గడువు నేటితో ముగిసింది. దీంతో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాలను ప్రకటించడంతో బరిలో ఎవరు నిలిచారన్నది తేలిపోయింది. ఇక రేపటి నుంచి మూడో విడత ఎన్నికల ప్రచారం కూడా ఊపందుకోనుంది.

# అవినీతి కన్నా.. అడుక్కు తినడం మిన్న

- అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం రోజున బిచ్చగాళ్లతో ర్యాలీ
- జ్వాలా అవినీతి వ్యతిరేక సంస్థ, లోక్ సత్తా ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం



అక్షరదర్బార్, హనుమకొండ: అవినీతి కన్నా.. అడుక్కు తినడం మిన్న.. అని పేర్కొంటూ మంగళవారం హనుమకొండలో జరిగిన ర్యాలీ ప్రజలను ఆలోచింపజేసింది. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం హన్మకొండలోని వేయి స్తంభాల గుడి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ సాగింది. బిచ్చమార్జిస్తూ జీవనం సాగించేవారు ఈ ర్యాలీలో పాల్గొనడం విశేషం. జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థ, లోక్ సత్తా సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. లోక్ సత్తా ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షుడు బండారు రామ్మోహన రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విభాగాల్లో అవినీతి సర్వసాధారణంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి అధికారులను ఏసీబీ పట్టుకుని కేసులు నమోదు చేస్తున్న.. వారిపై చర్యలు ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లోక్ సత్తా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, జ్వాలా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకరి ప్రశాంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారుల జీతభత్యాలు పింఛన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తోందని, అయినా ప్రజలకు అవినీతి రహిత సేవలు అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏసీబీకి పట్టుబడిన అధికారులకు మళ్లీ పోస్టింగ్ లు ఇస్తున్నారని, తిరిగి ఉద్యోగం ఇవ్వకుండా నిబంధనలు కఠిన తరం చేయాలని, ఉద్యోగ నుంచి తొలగించాలని కోరారు. అవినీతికి పాల్పడుతున్న ప్రభుత్వ అధికారులు, సిబ్బంది.. అడుక్కునే బిచ్చగాళ్ల కంటే హీనమైన స్థితిలో ఉన్నారని, అందుకే బిచ్చగాళ్లతో ర్యాలీ నిర్వహించామని ప్రశాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నిఘా వేదిక కన్వీనర్ వీవీ రావు, లోక్ సత్తా ఉద్యమ సంస్థ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, జ్వాలా అవినీతి వ్యతిరేక కార్యవర్గ సభ్యులు అచ్చే అమర్నాథ్, బుర్రి కృష్ణమూర్తి, ప్రకాష్, గుండపు సాయిచెందు, ఎల్బీ కళాశాల ఎన్సీసీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నల్లబెల్లిలో బీఆర్ఎస్ ప్రచార జోరు

అక్షర దర్బార్, నల్లబెల్లి: నల్లబెల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నాగెల్లి జ్యోతి ప్రకాష్ ప్రచారం జోరుగా సాగుతోంది. మంగళవారం పార్టీ శ్రేణులు ఆమెతో కలిసి వాడవాడలా విస్తృతంగా పర్యటించారు. నాగెల్లి జ్యోతి ప్రకాష్ మహిళలతో కలిసి 'ఉంగరం' గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో మాజీ సర్పంచ్ నాన్నపోయిన రాజారాం తదితర నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం పరిసరాల్లో నిషేధాజ్ఞలు

అక్షరదర్బార్, హనుమకొండ: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11న వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల పరిధిలో జరిగే మొదటి విడత ఎన్నికలను పురస్కరించుకుని పోలింగ్ జరిగే ప్రాంతాల్లో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బీఎన్ఎస్, ఎస్ సీ, ఆర్ పీసీ 163 ప్రకారం ప్రజలు ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడం నిషేధించడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ నిషేధం రేపు బుధవారం 10వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 11వ తేదీ రాత్రి 8 గంటల వరకు అమల్లో ఉంటుందని, ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

### విగ్రహావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. విగ్రహావిష్కరణ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతంతో కలెక్టరేట్ ప్రాంగణం మార్మోగింది. కలెక్టరేట్ ను సందర్శించే ప్రజలకు, అధికారులకు ఈ విగ్రహం ప్రేరణగా నిలుస్తోంది. తెలంగాణ గౌరవం, సాంప్రదాయాలు, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వైవీ గణేష్, డీఆర్డీవో మేన శ్రీను, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, డీటీఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## బాసని శాంతకు పద్మశాలి కులస్తుల సంపూర్ణ మద్దతు




అక్షర దర్బార్, శాయంపేట: శాయంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాసని శాంతకు పద్మశాలి కులస్తులు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. కులస్తులందరూ కలిసి శాంత అత్యధిక మెజారిటీతో గెలవాలని కోరుకుంటూ శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయానికి వెళ్లి స్వామి వారి ఆశీస్సులు అందించాలని వేడుకున్నారు.

## 86 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో..

అక్షర దర్బార్, శాయంపేట: శాయంపేట మండలంలో మొత్తం 24 గ్రామ పంచాయితీలు ఉండగా, సూరంపేట గ్రామం సర్పంచ్, 8 వార్డు సభ్యులు ఏకగ్రీవం అయ్యారు. మిగిలిన స్థానాలకు 86 సర్పంచ్ అభ్యర్థులు మరియు 162 వార్డులకు గాను 405 అభ్యర్థులు పోటీలో ఉన్నారని ఎంపీడీవో ఫణి చంద్ర తెలిపారు.



# ప్రజలకు బానిసలుగా పనిచేస్తాం

**- రెండేళ్లైనా ఆర్డీఓ ఆఫీస్ కట్టలేదు**

**- ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని భారీ ర్యాలీ**



అక్షరదర్బార్, ఏటూరునాగారం: ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్‌గా గెలిపిస్తే ప్రజలకు బానిసలుగా పనిచేస్తామని బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత లక్ష్మీ నర్సింహారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఓడవాడ నుంచి బస్టాండ్ వరకు ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై లక్ష్మీనర్సింహారావు శ్రీలతకు బహ్మరథం పట్టారు. అనంతరం బస్టాండ్ వద్ద వారు మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని, గ్రామాన్ని కనివిరిగని రీతిలో అభివృద్ధి చేసి చూపెడుతామన్నారు. ఆర్డీఓ కార్యాలయం బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైనా దానిని అమలు పర్చలేని కాంగ్రెస్ దద్దమ్మ ప్రభుత్వంతో ప్రజలకు ఒరిగిందేమిలేదన్నారు. మంత్రి ఒక సర్పంచ్ స్థాయి ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నాలుగు దశాబ్ధాల చరిత్ర కలిగిన కుటుంబం మాది, బస్‌డిపో, కరకట్టకు పునాదాలు, పోలీస్‌స్టేషన్ ప్రారంభించింది మా పెద్ద నాన విజయరామారావు అన్నారు. ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి పనులు చేసింది కాకులమర్రి కుటుంబం అన్నారు. ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకొని అవినీతి లేని గ్రామపంచాయతీ పాలన చూపిస్తానని అన్నారు. ఇంటి నిర్మాణాల అనుమతి దరఖాస్తు చేసుకుంటే ఇంటికి కొరియర్లలో అనుమతి పత్రాలు వస్తాయన్నారు. లంచాలు ఇవ్వకుండానే గ్రామ పంచాయతీలో పనులు జరిగేందుకు అహోర్నిశలు కృషి చేస్తామన్నారు. ర్యాలీలో ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి, మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, నాయకులు వలిబాబా, మల్లారెడ్డి, నగేష్, ఖాజాపాషా, రామ్మూర్తి, విజయ, ప్రదీప్‌రావు, సర్దార్‌పాషా, సప్పిడి రాంనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## గొప్ప నాయకురాలు సోనియా గాంధీ

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు**

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ డీసీసీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, పార్లమెంట్ సభ్యురాలు సోనియా గాంధీ 79 వ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు. మొదట కేక్ కట్ చేసి హనుమకొండ, వరంగల్ జిల్లా ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ప్రతియేటా ఘనంగా నిర్వహిస్తున్నామని, వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తు, హనుమకొండ, వరంగల్ జిల్లా ప్రజల, పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప నాయకురాలని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈవీ శ్రీనివాస్ రావు, టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## అవినీతి వ్యతిరేక వారోత్సవాలు

అక్షర దర్బార్, భూపాలపల్లి: డిసెంబర్ 3 నుండి 9 వరకు అవినీతి వ్యతిరేక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి ఎస్పీ శిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి "అవినీతి నిర్మూలిద్దాం – దేశాన్ని అభివృద్ధి చేద్దాం" అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అవినీతి నిర్మూలనలో యువత పాత్ర కీలకమని ఎస్పీ అన్నారు. అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు తెలియజేయాలని కోరారు.



# సీఎం స్నేహితుడినంటూ మోసం

- మహిళల పేరిట రుణం..ఎగవేత
- ఆమెకు లైంగిక వేధింపులు
- బీఆర్ ఎస్ నాయకుడు సందీప్‌పై కేసు
- ఆలస్యంగా వెలుగులోకి..
- వివరాలు వెల్లడించిన సుబేదారి పోలీసులు

అక్షరదర్బార్, వరంగల్: తాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్నేహితుడినంటూ ఓ మహిళలను బెదిరించి, వేధింపులకు గురిచేసిన బీఆర్ఎస్ నాయకుడిపై కేసు నమోదైంది.ఈ నెల 5న కేసు నమోదు కాగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నర్సంపేట మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బండి భారతి కుమారుడు, బీఆర్ఎస్ నేత బండి సందీప్ చింటూ ఈ కేసులో ప్రధాన నిందితుడు. సుబేదారి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండకు చెందిన జయసుధ దేవెండ్ల అనే మహిళ లేడీస్ ఎంపోరియం నడుపుతున్నది. ఆమెతో సందీప్‌కు పరిచయం ఏర్పడింది. ఆమెకు మాయమాటలు చెప్పి సందీప్ ఆమె పేరుపై బ్యాంకులో రూ.20 లక్షల రుణం తీసుకున్నాడు. తర్వాత నెల నెలా వాయిదాలు చెల్లించడం లేదు. నిందితుడు ఆమెను లైంగిక వేధింపులకు కూడా గురిచేశాడు. లోన్ చెల్లించమని అడిగితే తాను సీఎం స్నేహితుడినని బెదిరించాడు. ఈ క్రమంలోనే జయసుధ, రాధాకృష్ణ దంపతుల ఇంటిపై దాడి చేశాడు. వారిపై చేయి చేసుకున్నాడు. జయసుధ మెడలోని బంగారు నగలను దౌర్జన్యంగా గుంజుకున్నాడు. కారును కూడా అపహరి ంచాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు బండి సందీప్ చింటూ, అతని తల్లి బండి భారతి, తండ్రి రమేష్‌తో పాటు మరికొందరిపై కేసులు పెట్టారు.

## తెలంగాణ స్ఫూర్తి తరతరాల పాటు వికసించాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**



అక్షర దర్బార్, భూపాలపల్లి: తెలంగాణ ప్రజలలో ఐక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించే ప్రతీకగా తెలంగాణ తల్లి నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రతి వ్యక్తి పాత్ర ఎంతో ముఖ్యమని కలెక్టర్ తెలిపారు.

## మొగుళ్ళపల్లి మండలంలో ఏరులై పారుతున్న మద్యం

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్ళపల్లి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి చీప్ లిక్కర్ మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు పోటాపోటీగా దావత్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుండి తరలించిన మద్యాన్ని తెల్లవారుజామునే పంపిణీ చేస్తున్నారు. ఓటర్ల ప్రలోభాలపై ఎన్నికల అధికారులు, షాడో టీం దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని మేధావులు కోరుతున్నారు.

## అంబరాన్నంటిన నర్సంపేట పంబా ఆరాట్ మహోత్సవం





అక్షర దర్బార్, నర్సంపేట: నర్సంపేటలోని శ్రీ ధర్మ శాస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలో సిల్వర్ జూబ్లీ 25వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా మంగళవారం పంబా ఆరాట్, జలక్రీడల వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్వప్న దంపతులు దాతలుగా వ్యవహరించిన ఈ ఉత్సవానికి శబరిమలై మేల్ శాంతి శ్రీమాన్ బ్రహ్మశ్రీ శంకరన్ నంబూద్రి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. మాదన్నపేట సరస్సులో జరిగిన పంబా ఆరాట్ వేడుకలో గరుడపక్షి రూపంలో అయ్యప్ప స్వామి దర్శనం ఇవ్వడం భక్తులను ఆకట్టుకుంది. సుమారు 10 వేల మంది భక్తులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కిందపడి బాలుడు మృతి

**భయంతో మృతదేహాన్ని ఓసీ త్రీ మట్టిలో దాచిన ట్రాక్టర్ డ్రైవర్**

**- ధర్మరావుపేటలో విషాదం**

అక్షరదర్బార్, గణపురం: భూపాలపల్లి జిల్లా గణపురం మండలం ధర్మరావుపేటలో అదృశ్యమైన ఐదేళ్ల బాలుడి ఘటన విషాదాంతమైంది. ఆదివారం సాయంత్రం అదృశ్యమైన బాలుడు బందెల రాకేశ్ (5) ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడని పోలీసులు మంగళవారం వెల్లడించారు. భయంతో మృతదేహాన్ని మట్టి డంపింగ్ ప్రదేశంలో దాచిన ట్రాక్టర్ డ్రైవర్ గంపల శంకర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. ఎస్సై అశోక్ కథనం ప్రకారం.. ధర్మరావుపేటకు చెందిన బందెల రాజు- రజిత చిన్న కుమారుడు రాకేశ్ ఇంటి వద్ద ఆడుకుంటుండగా, కోత పనులకు బయలుదేరిన గంపల శంకర్ అతన్ని మరో బాలుడితో పాటు ట్రాక్టర్‌పై ఎక్కించుకున్నాడు. ట్రాక్టర్ కదులుతుండగా రాకేశ్ ప్రమాదవశాత్తు చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిందన్న భయంతో శంకర్, బాలుడి మృతదేహాన్ని గన్నీ సంచీలో చుట్టి సమీపంలోని ఓసీ–3 గని మట్టి డంపింగ్ యార్డ్‌లో పడేసి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కాగా, రాకేశ్ ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు, గ్రామస్తులు శంకర్‌ను ప్రశ్నించగా అతని మాటల్లో పొంతనలేని సమాధానం రావడంతో వెంటనే రాకేశ్ తల్లిదండ్రులు గణపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు డ్రైవర్ శంకర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా అతడు జరిగిన ప్రమాదాన్ని ఒప్పుకున్నాడు. శంకర్ చూపించిన ప్రదేశంలో స్థానిక సీఐ కరుణాకర్ రావు ఆధ్వర్యంలో పోలీసులు, జేసీబీలతో మట్టిని తవ్వించి బాలుడి మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం పంచనామా చేసి పోస్టుమార్టం కోసం బాలుడి మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. గణపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్
విప్లవంలో
భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం
QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా
వార్తలను పొందండి.

## ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!

## మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : aksharadarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915